


## అన్నీ తెలుసనుకునే అమ్మాయిలు చదవాల్సిన కథ

# శిక్ష

"ఏంటా తిండి? బయట తినొచ్చావా? మరీ ఇంత పిసరు తింటే రాత్రి దాకా ఎట్టాగయ్యా?" అంది లక్ష్మి.

"బస్సు ప్రయాణం కదా! కడుపులో తిప్పుద్దే" అన్నాడు సింహాద్రినాయుడు.

"ఈమధ్య మరీ కాంపులు తిరిగేస్తున్నావు. ఇంట్లో అన్నీ ఒందుకోవడం. మిగిలిపోయిందని ఆఖరికి పనిదానికి పొయ్యడమూ".

"అదే మరి యాపారం అన్నాకా వంద పనులుంటాయి. వంద లొసుగులుంటాయి. వంద మందిని కలవాల. అయన్నీ నీకు చెప్పాలా? ఇల్లు జాగ్రత్త! కళ్యాణి టయానికింటికొస్తోందా? అప్పుడప్పుడు ఓ కంట కని పెట్టాల. మన బంగారం మంచిదే కావచ్చు. రోజులు బాగాలేవు" అన్నాడు.

"దాని చదువేదో అది చదువుకుంటోందయ్యా. పెళ్లి చేసెయ్యరాదా? ఈ కంపూటరు చదువులేటి? రోజూ విజయనగరం వెళ్లడమే పొద్దున్న వెళ్తే మళ్లీ రాత్రికి గానీ రాదు"


డా. వాడపల్లి శ్రీరామమూర్తి

"బాగా చదువుకోనీ అలాగని అడిగింది కదా అని ముందూ వెనకా చూడకుండా డబ్బు పారెయ్యక"

"నువ్వు మరీను. లావయిపోతానని తిండే తిందది. అది క్రీము కొంటానంటే ఒద్దంటివి. నిన్నంతా మొహం చిన్నబుచ్చుకుంది" అంది.

"ఏం? పెయిర్ లవ్‌లీలు, ఏజ్‌లెస్సులు ఉండాలా? పవుడర్లు చాలవా? అది సరే. నేను విజయవాడ వెళ్తున్నా ఎల్లుండి సాయంత్రం వొచ్చేస్తా మెటీరియల్ చూడాల ఇల్లు అదీ జాగ్రత్త" అంటూ హాండుబాగులో ఒక జత బట్టలు, పదివేల రూపాయలు చెక్కుబుక్కుతో బయట పడ్డాడు సింహాద్రినాయుడు.

తిండి తినలేదని లక్ష్మి బాధ. అసలు బస్సు దిగేటప్పటికి తిన్నది అరిగిపోతేనే గదా రాత్రికి టండాగా ఉంటుంది అనుకుంటూ రుమాలు ఇచ్చి సీటు పెట్టమం



దామని దిగేవాళ్ల వంక చూస్తుంటే అయిదేళ్ల కుర్రాడిని నడిపించుకుంటూ బస్సు దిగుతున్న ఆమెని చూశాడు. వయసొచ్చిన వాళ్లకంటే నడివయసు వాళ్లే బాగుంటారు. నీలం చీర బొద్దుగానూ సున్నితంగానూ ఉంది. 'ఈ రుమాలు ఆ సీటులో వెయ్యవా' అంటూ తన రుమాలు అందించాడు నిజానికి బస్సులో అంత రద్దీ లేదు. అయినా అవకాశం ఒదులుకోడతను. రుమాలు తీసుకుని 'కండక్టరు వెనుక సీటులో వేశాను' అంది. రుమాలు మరీ స్పీడుగా తీసుకుంది. కనీసం వేళ్లయినా తగలనియ్యలేదు అని తిట్టుకుంటూ థాంక్సు అన్నాడు నవ్వుతూ.

☆ ☆ ☆

'ఫెయిర్ లవ్‌లూ ఏజ్‌లెస్సులూ కావాలా? పవుడర్లు చాలవా?' అన్న నాన్న మాటలు ఇంకా కళ్యాణి గుండెలో గుచ్చుకుంటూనే ఉన్నాయి. 'ఏంటో నాన్న రోజులు బాగాలేవుట. తనకి తెలీదా? జాగ్రత్తగానే ఉంటోంది కదా. అదే! నీలిమ వాళ్ల ఇంట్లో ఎన్ని ఉంటాయో! ఆ బాడీ స్ప్రేలు, రూము పెర్ఫ్యూమ్‌లూ, నెయిల్‌పాలిష్‌లూ ఆ మెహందీ వెరయిటీలు అవి చూడటానికే కదా తను ఆ ఇంటికి వెళ్లేది. అసలా ఇంట్లో అడుగు పెడితే బయటకు రాబుద్ధవుతుందా?' అనుకుంటూ కంపూటర్‌కి పెన్‌డ్రయివు తగిలించి నిన్న తెచ్చుకున్న బ్లూఫిల్మ్స్ కంపూటర్‌లో తనివితీరా చూసి మళ్లీ పెన్‌డ్రయివు తీసి దాచేసి వంటగదిలోకెళ్లింది, అమ్మ అన్నం వొడ్డిస్తుంటే అడిగింది. "అమ్మా మా బాఛ్ మేట్సు టూర్ ప్లాన్ చేస్తున్నారే రెండు వందలవుతుంది"

"రెండు వందలా మీ నాన్న ఉండగా అడగలేకపోయావా?" అంది లక్ష్మి.

"పోనీలే అమ్మా ఒద్దులే. అయినా అమ్మా నాకు ఇన్నర్లు కొనుక్కోవాలి. డబ్బులివ్వు అని నాన్నని ఏం అడుగుతానమ్మా"

"అయ్యో దానికేం భాగ్యమే. ఈమాత్రానికే మొహం చిన్నబుచ్చుకోవాలా?" అంటూ బీరువాలోంచి రెండు వందలు తీసి ఇచ్చింది.

ఇంతకు ముందు అదే బీరువాలోంచి తను మూడు వందలు నొక్కేసిన సంగతి అమ్మకి తెలీదు. ఆ మూడొందలు మంచి పెర్‌ఫ్యూమ్‌కి, ఈ రెండొందలు ఇన్నర్లకీ అనుకుంటూ మా మంచి అమ్మ అంది మెచ్చుకోలుగా. నాన్న చిన్నప్పటి నుంచీ అంతే. కనీసం రెండు జడలు వేసుకోనిచ్చేవాడు కాదు. ఒకవేళ అల్లరిపెట్టి అమ్మ చేత వేయించుకున్నా నాన్న వస్తున్నాడు అని తీసేసేది. స్కూలుకి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ఎవరితోనూ మాట్లాడకూడదు అదేం ఖర్మమో గానీ తన ఇంట్లో తనే ఒక ముద్దూ ముచ్చట లేకుండా పెరిగింది. "ఎందుకయ్యా అయినదానికీ కానిదానికీ దాన్ని కసురుకుంటావూ" అని ఎప్పుడయినా ఎదురు తిరిగితే "నా కూతురు నాకక్కరలేదా? కళ్యాణి అంటే ఎవ్వరనుకుంటున్నావే? అది మా అమ్మ! అది పుట్టినాకే కదా యాపారం కలిసొచ్చి నాలుగు వేళ్లూ లోనికెళ్తున్నాయి" అనటం ఎన్నోసార్లు తనూ విన్నది. కానీ చిలక కోసం చేసిన పంజరం బంగారందే అయినా చిలక పాలిట అది బందీఖానాయే గదా?

"అమ్మా శిరీష రెండు రోజుల్లో అత్తవారింటికెళ్లిపోతోంది ఎందుకో ఒకసారి రమ్మంది" అంది కళ్యాణి.

"దానిదేముంది ఇవాళ వెళ్లు" అంది లక్ష్మి.

సరే అంటూ రోడ్డు ఎక్కింది కళ్యాణి.

విజయనగరం బస్సు ఎదురుపడింది. శిరీష దూరపు బంధువుల అమ్మాయి. ఇవాళ ఉండిపోయి రేపు క్లాసు అయిపోయాక వచ్చేస్తానంటే సర్లేవే అంటుంది అమ్మ. చదువుకుంటున్నాం అని శిరీష ఫోను చేస్తే నాన్న పట్టించుకోడు. శిరీష పేరు చెప్పి నీలిమ ఇంట్లో ఉండటం తరచూ జరుగుతున్న తతంగమే. నీలిమ దగ్గర ఎంతో బావుంటుంది. ఆంటీ అయితే మరీను. ఎంతో మంచిది. నీలిమ దగ్గర బ్లూఫిలిం సీడీ ఉంది. అది ఉన్నట్టు ఆంటీకి గూడా తెలుసట. ఎంత బ్రాడ్ మెంటాలిటీ అనిపిస్తుంది. ఒక వయసు వచ్చాక పిల్లల్ని పిల్లలలాగా కాకుండా ఫ్రెండ్స్‌లా చూడాలి అంటారు ఆంటీ.

☆ ☆ ☆

తెలివొచ్చి కళ్లు తెరిచాడు సింహాద్రినాయుడు. బస్సు వేపగుంట గోపాలపట్నం మధ్యలో వెళ్తోంది. 'యధవ బస్సు ఎప్పటికీ వెళ్లదు' అనుకుంటూ మునుకుల దగ్గర పాముకుంటున్నాడు. కాళ్లు చిన్న పిసరు పీకుతున్నాయి. అప్పుడప్పుడు చేతివేళ్లు కాస్తంత వొణికినా అంతలోనే మళ్లీ సర్దుకుంటాయి. వెన్నులోంచి కాస్త చలి అనిపిస్తున్నా అది మలేరియా కాదట. గుండె నీరసం అనిపిస్తుంది కానీ గుండెజబ్బు కాదని డాక్టరు చెప్పినా ఈ జబ్బు వచ్చాక మరీ నీరసంగా ఉంటోంది. డాక్టరు చెప్పడం జబ్బేమీ లేదు గానీ ఎయిడ్స్ వచ్చే అవకాశం ఉందనీ తనిఖీ చేయించుకోవాలన్నాడు. వైజాగ్ త్వరగా వెళ్లండి. కె.జి.హెచ్ ఓ.పీలోనే పక్కనే కౌన్సిలింగు అన్నాడు. జబ్బు అప్పుడే తగిలేసినట్టుంది. లేకపోతే ఈ నీరసం ఏంటి? అనుకుంటూ బస్సులోంచి బయటికి చూశాడు. రోడ్డు మీద ఎవరో అమ్మాయి కళ్యాణిలా ఉంది. చిన్నపిల్లాడితో ఉంది. పెళ్లయి పిల్లాడు పుడితే కళ్యాణి ఇలాగే ఉంటుంది అనిపించింది. కళ్యాణికి మంచి సంబంధం చూడాలి. డిగ్రీ అయింది కదా పెళ్లి చేసీరాదా అన్న భార్య మాటలు గుర్తొచ్చి నవ్వుకున్నాడు.



'ఎందుకు పెళ్లి చెయ్యనే చూస్తాండు మంచి ఉద్యోగం ఉన్న వాడ్ని చూస్తాను. ఎవరి కోసమే నా సంపాదనంతా? ఏదో కాస్త కటువుగా ఉండాలి అని ఉంటాను గానీ కళ్యాణి నా ప్రాణమే. ఆమాత్రం ఉండకపోతే పిల్లలు పాడయిపోతారని కానీ మరేం కాదు. ఈకాలం కుర్రాళ్లు మహా తెలివైన వాళ్లు. అయినా తన దగ్గర ఈ ఆటలు సాగవు. ఆ మాటకొస్తే తనేం తక్కువా? లక్ష్మి కళ్లు కప్పి ఎన్ని తిరుగుళ్లు తిరగట్లేదు. అలా తిరిగే కదా ఈ జబ్బులు. రేపు అల్లుడి దగ్గర చులకనయిపోకూడదంటే ఈ తిరుగుళ్లు మానెయ్యాల' అనుకుంటూండగానే ఆర్టీసీ కాంప్లెక్స్ వచ్చేసింది.

"నమస్తే సారూ" అంటూ శంకర్ టాక్సీ ఆపి డోరు తెరిచాడు.

"ఏందయ్యా శంకర్ బాగున్నావా? యాడకు తీసుకుపోతావు" అడిగాడు ఆతృతగా.

"మంచి సేఫయిన ప్లేసుంది సారూ. ఇక మాల్ అంటారే క్లాసువన్నే! అయితే రాత్రి తొమ్మిది కావాల సారూ" అన్నాడు శంకర్.

☆ ☆ ☆

విజయనగరంలో దిగుతూనే గంటస్తంభం వరకూ షేర్ ఆటోలో వెళ్లి రిక్షాలో చేరుకుంది నీలిమా వాళ్ల ఇంటికి.

"నీలిమ ఉందా ఆంటీ" అని కళ్యాణి అడుగుతుంటే చిన్న నవ్వు నవ్వింది ఆంటీ.

"లేదురా బాబామెట్ట దగ్గర మా బంధువులున్నారు. అక్కడకెళ్లింది లోపలకి రామ్మా" అంది.

"నన్నెందుకు రమ్మంది మరి"

"నేనే రమ్మన్నాను. మా తమ్ముడు, ఆయన రేపు చెన్నయ్ నించి వస్తున్నారమ్మా. తెల్లవారు జాము నాలుగు గంటలకి దిగుతారు. రిసీవ్ చేసుకోటానికి అప్పుడు వెళ్లలేం గదే. నీలిమ పొద్దున్నే వెళ్లిపోయింది షాపింగు చెయ్యాలని. మనం ఇప్పుడు బయలుదేరదాం పొద్దున్న అందరం కలసి ఒచ్చెయ్యొచ్చు. కావాలంటే నిన్ను రిటర్న్‌లో మీ ఇంటి దగ్గర దింపేస్తాం. మీ నాన్నగారికి ఫోను చెయ్యనా నంబరు చెప్పు" అడిగింది.

"ఒద్దులెండి ఆంటీ నేనే చెప్తాను. నాన్న విజయవాడ వెళ్లారు. అమ్మకి చెప్తాను ఫర్వాలేదు"

## నయనతారపై 'బ్యాన్'!

తమిళనాడు నిర్మాతల కౌన్సిల్ వారు నయనతారని కొంత కాలం పాటు బ్యాన్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఆమెను ఏ తమిళ చిత్రంలోనూ తీసుకోకూడదని నిర్మాతలకు నిర్దేశించారు. కారణం- 'పయ్యా' అనే తమిళ సినిమాలో నటించడానికిగాను నయనతార పారితోషికాన్ని తగ్గించలేనని చెప్పడంతోపాటు ఆ సినిమా చేయననడం, తీసుకున్న అడ్వాన్సును కూడా తిరిగి ఇవ్వకపోవడంతో ఆ చిత్ర నిర్మాత కౌన్సిల్‌లో ఫిర్యాదు చేసాడు. కౌన్సిల్ వారు తెలుగు, మలయాళ సినిమా నిర్మాతల్ని కూడా నయనతారని బ్యాన్ చేయాల్సిందిగా సూచించారు. మరి నయనతారలో ఎలాంటి మార్పు వస్తుందో చూడాలి!

"దట్స్ గుడ్ కూర్చో కాఫీ తెస్తాను" అంది ఆంటీ.

నేను ప్రిపేర్ చేస్తానంటూ లోపలికెళ్లింది కళ్యాణి. సెల్‌లో ఎవరితోనో మాట్లాడుతూ పరధ్యానంగా ఉన్నట్టు ఆంటీ కాస్త కళ్యాణి బట్టల మీద ఒంపింది కాఫీని. "అయ్యో! సిటీకెళ్తున్నాం మా నీలూ డ్రెస్సు వేసుకో ఫర్వాలేదు" అంది.

"వైజాగ్‌లో రాత్రి ఎక్కడ ఉంటాం ఆంటీ" అడిగింది కళ్యాణి డ్రెస్సు మార్చుకుంటూ.

"అదా! మీ నీలూ ఇష్టం తల్లీ. అక్కయ్యపాలెంలో మా బంధువులున్నారు. రైల్వేస్టేషన్ అక్కడికి దగ్గర కూడా" అంది. ఇంటితాళం వేస్తూంటే టాక్సీ వచ్చి ఆగడంతో ఆశ్చర్యపోయింది కళ్యాణి. "రెండేళ్ల తర్వాత ఒస్తున్నారు నీలూ వాళ్ల నాన్నగారు. లగేజీ ఉంటుంది గదా" నవ్వింది ఆంటీ.

కారు బయలుదేరింది.

ఒక బిల్డింగు ముందు కారు ఆగింది. "అనసూయమ్మగారూ! బాగున్నారా?" ఆంటీ ముందు నడిచింది.

"అబ్బో చాలా రోజులకి" ఆహ్వానించింది ఇంటావిడ.

"మీ అమ్మాయి వొచ్చి పిల్లలతో కైలాసగిరి వెళ్లింది ఘడియో క్షణమో వొచ్చేస్తుంది మీల్సు చేస్తూ మాటాడుకుందాం అవునూ ఈ పాప ఎవరూ?" అంది కళ్యాణిని పరికించి చూస్తూ.

"డిగ్రీ చేసింది. మా అమ్మాయితో కంప్యూటరు కోర్సు చేస్తుంది"

"భోజనాలయ్యాయి. ఆ గదిలో రెస్టు తీసుకో అమ్మాయీ. అది నీ గదే అనుకో. టీవీ పెట్టుకో మేం ఇలా ఇక్కడ మాటాడుకుంటాం" అని హాలులో కూర్చున్నారు.

హాలులోంచి రూములోకి అడుగుపెడుతున్న కళ్యాణికి తెలీదు తను అమ్ముడుపోతున్నానూ అని. బయట కూర్చున్న ఆంటీ పాతికవేలు అడిగి ఇరవయి వేలుకి సెటిల్ చేసుకుంది. "ఆరు నెలల కష్టమమ్మా" అనుకుంటూ డబ్బు బాగులో పెట్టుకుని కారులో వెళ్లిపోయింది. నీలిమ రానూ లేదు. అసలు కోరమండల్‌లో ఎవరూ దిగడమూ లేదు. నిజానికి ఆంటీ మొగుడు ఆమెని వొదిలేసి అయిదేళ్లయింది.

గదిలో అటూ ఇటూ చూసింది కళ్యాణి.

పెర్‌ఫ్యూమ్ సువాసనలతో బాగుంది. మెత్తని పరుపు, పైన సీలింగు ఫేను తిరుగుతోంది. మంచం పక్కగా గోడని అనుకుని డ్రస్సింగు టేబులు, అసలా రూము ఫామిలీ రూములా అనిపించలేదు. బహుశ ఆమె కొడుకు గది కావచ్చు. ఈ ఆలోచన రాగానే గతుక్కుమంది. మరొక మగాడి మంచం మీద కూర్చున్నానా? ఛీ! అనుకుంటూ లేచి టీపాయ్ మీద కూర్చుంది మంచం వేపు చూసింది. తలగడ కింద కవర్ ఉంది. తీసి చూడగానే అందులోంచి ఫోటోలు నేల మీద పడ్డాయి. అన్నీ బూతు ఫోటోలే. చూడాలంటే సిగ్గు. ఏదో అనుమానం క్షణక్షణానికీ పెనుభూతమైంది. తలుపు దగ్గరికి వెళ్లింది. అది అవతల గడియ పెట్టి ఉందని అర్థమైంది.

☆ ☆ ☆

"కాలేజీ పిల్ల. ఇవాళే అరంగేట్రం జాగ్రత్త" అని ఓరగా చూసింది అనసూయ.

"గొడవ చెయ్యదు గదా?" మెల్లగా అడిగాడు సింహాద్రి.

"ఆ! మరీ ఎదురు తిరిగితే కాళ్లూ చేతులూ కట్టిపదేసి ఇంజక్షనిస్తే మళ్లీ తెలివొచ్చేసరికి బొంబాయిలోనో మద్రాసులోనో ఉంటుంది" అని నవ్వేశాడు రెడ్డి.

"అయినా నువ్వేంటయ్యా! అలా మాటాడతావు. మన యవ్వారం పైన పటారం లోన లొటారమా?" నవ్వుతున్న అనసూయ మాటలకి సింహాద్రికి చిర్రెత్తింది.

గదిలో ఎవరో మగాడు అడుగు పెట్టినట్టయి అటు వేపు చూడబోయి సగం చూసి తటాలున చున్నీతో మొఖం కప్పుకుని వెనక్కి తిరిగి నిలబడిపోయింది కళ్యాణి. 'అమ్మో నాన్నలా ఉన్నాడు' భయంతో గుండె ఆగినంత పని అయింది కళ్యాణికి. 'దేవుడా ఏంటిదీ. నాన్నేనా?' అని మళ్లీ చూడాలని తలకొంచెం అటు తిప్పింది. అయినా ఇక్కడికి నాన్న ఎలా వస్తాడు అనుకుంటూ చున్నీ చాటు నించి మళ్లీ చూసింది. సింహాద్రి మంచం మీద వెనక్కి తిరిగి కూర్చున్నాడు.

సగం వాడిన బ్రాందీ బాటిల్ బాగ్‌లోంచి తీసి గ్లాసులో పోసుకుని సోడా కలుపుతూ "ఈ పనంతా నువ్వు సెయ్యాల. వల్లకుండిపోతే నీకు కొత్త అని నేనను కోవాలని అనుకుంటున్నావు" కాస్తంత పక్కకి తలపెట్టి వెనక్కి తిరిగి కూర్చున్నంత మాత్రాన కన్న తండ్రిని పోల్చుకోలేని స్థితిలో లేదు కళ్యాణి. భయం, సిగ్గు అవమానంతో సగం చచ్చిపోతోంది కళ్యాణి. కాళ్ల కింద భూమి కదులుతున్నట్టు నడవలేక తడబడే అడుగులతో డ్రస్సింగు టేబులు వేపు వెళ్లి గోడవేపు తిరిగి నిలబడింది. ఏం చెయ్యాలో అర్థం కావట్లేదు. నోరు ఎండిపోయి భయంతో పెదవులు ఒణుకుతున్నాయి. మంచం మీద కూర్చున్న సింహాద్రి ఆలోచిస్తున్నాడు.

'ఏటిది? యేం మాటాడదేం? కొత్త సరుకూ జాగ్రత్త అని అనసూయ చెప్పింది కదా! తొందరపడకుండా కాస్త నింపాదిగా డీల్ చెయ్యాల' అనుకుంటూ కొంచెం వెనక్కి చూశాడు.

"మనది ఏ వూరంటా?"

ఎడం చేత్తో నోరు మూసుకుని కుడిచేత్తో కళ్లు తుడుచుకుంటోంది. మళ్లీ సింహాద్రి నవ్వేడు. "ఇక్కడికొచ్చాక ఊర్లూ పేర్లూ మారిపోతాయి. అసలు అడగటం నాదే బుద్ధి తక్కువ. ఆమధ్యనలాగే ఏలూరని చెప్పింది. రెండ్రోజుల తర్వాత విజయనగరం పాతబస్టాండ్ దగ్గర వీధికొళాయిలో నీళ్ల బిందితో దర్శనమిచ్చింది. అది సర్లే ఎంతసేపూ స్టాండింగు డ్యూటీయేనా? ఇలా వచ్చి కూర్చో" అన్నాడు.

గదిలోంచి పారిపోవాలంటే ఒకటే ద్వారం. ఆ ద్వారం వేపు తిరిగి నాన్న ఉన్నాడు. పొడుచుకు చచ్చిపోదామంటే కత్తిగానీ చాకుగానీ లేదు. నీళ్లు తిరుగుతున్న కళ్లతో డ్రస్సింగ్ టేబుల్ వేపు చూసింది.

నెయిల్ పాలిష్ సీసాల సెట్టుంది. వెంటనే వాటిల్లో పాలిషంతా గ్లాసులో వేసింది. తాగేస్తే తిరుగులేని విషం అనుకుంటూ గ్లాసు తీసుకుంటూంటే చెయ్యి జారి పడిపోయింది. నెయిల్‌పాలిష్ సెట్ కింద బ్లేడు కనిపించింది. వెంటనే తీసి మెడమీద పెట్టుకుంది కోసుకుని చావాలని.

ఆమె చెయ్యిని సింహాద్రి గట్టిగా పట్టుకుని "ఏటి ఛస్తావా" అంటూ ముఖంలో ముఖం పెట్టి చూశాడు. ఒక్కసారి నిర్ఘాంతపోయి "బుజ్జీ" అన్నాడు.

ఆమె విడిపించుకునే కొద్దీ అతని చెయ్యి బిగిసిపోతోంది. కళ్లు మిటకరిస్తూ పెదాలు పక్కకి జారిపోతున్నాయి. "బు...జ్జీ అనలేక బూ...బూ..." అంటున్నాడు. ఎడం చెయ్యి తన గుండె తడుముకుంటూ పెద్దగా రాగం తీస్తూ బూ... అన్నాడు అంతలోనే ఆయాసం. ఎగ ఊపిరి "నాన్నా" అంటూ బావురుమంది. చెయ్యి విదిలించుకుంది. సింహాద్రి గుండె మీద ఎడం చేత్తో నొక్కుకుంటే తెరలుతెరలుగా దగ్గు వస్తోంది. అంతే వేలాడిపోయాడు. కళ్యాణి భోరుమంటూ నాన్న చేతిని ఈడ్చుకుంటూ వెళ్లి తలుపు తీసింది. భయం, సిగ్గూ కలిసి నాన్నా అనలేక హృదయ విదారకంగా బావురుమంది. అందరూ లోపల కొచ్చి సింహాద్రి చెయ్యి విడిపించారు. అయితే అప్పటికే సింహాద్రి చెయ్యి చల్లబడిపోయింది. అతను నేలమీద కూలిపోయాడు. "నేనేం తప్పు చెయ్యలేదు నాన్నా" అని కళ్యాణి ఎంత ఏడ్చినా వినపడని లోకాలకి చేరిపోయాడు సింహాద్రి.

☆

